23 JUL 2020
23 JUL 2020
SAKSHI

## ఎస్‌సీఆర్ఎఫ్ సొమ్ము మంజూరు చేయాలి

యానాం: మత్స్యకారులకు ఇవ్వాల్సిన సేవింగ్ కం రిలీఫ్ ఫండ్ (ఎస్‌సీఆర్ఎఫ్)ను ప్రభుత్వం తక్షణం మంజూరు చేయాలని యానాం బీజేపీ శాఖ అధ్యక్షుడు పెమ్మాడి దుర్గాప్రసాద్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. మత్స్యకార సహకార సంఘాల నుంచి ఎస్‌సీఆర్ఎఫ్‌కు సంబంధించి ఇప్పటికే ఒక్కో సభ్యుడి నుంచి రూ.1500 కట్టించుకున్నారని ఆ విధంగా ప్రభుత్వం ఇచ్చే గ్రాంటు రూ.3 వేలు కలిపి మొత్తం రూ.4,500 ఆయా లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తామని గతంలో మంత్రి మల్లాడి కృష్ణారావు హామీ ఇచ్చారని కాని మూడు నెలల అవుతున్నా ఆ మొత్తం ఇప్పటివరకు రాలేదని ఆరోపించారు. కరోనా కష్టకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారులకు ఆ మొత్తాన్ని చెల్లించాలని లేనట్లయితే పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## రైతులను ఆదుకోవాలి

యానాం: యానాంలోని రైతాంగాన్ని పుదుచ్చేరి ప్రభుత్వం ఆదుకోవాలని దరియాలతిప్ప గ్రామపెద్దలు సబ్బతి శ్రీనివాసరావు, కమిడి బాలయోగి, మెల్లం రుషికేశ్వరరావు బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. పుదుచ్చేరి ఆగ్రో సర్వీస్ కార్పొరేషన్ (ప్యాస్కో) ద్వారా గతంలో రైతాంగానికి సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరఫరా చేసేవారని రెండేళ్లుగా వీటిని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యానాంలో సుమారు 400 ఎకరాల్లో వ్యవసాయ సేద్యం జరుగుతుందని ఆ విధంగా ఐలాండ్–3, దొమ్మేటిపేట, కనకాలపేట తదితర ప్రాంతాల్లో రైతాంగం వ్యవసాయమే ఆధారమన్నారు. సంవత్సరానికి రూ.5 వేలు ఇస్తామ ని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీ రైతాంగానికి సైతం సబ్సిడీలు ఇవ్వడం లేదని ప్రస్తుత కరోనా నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## 24న అసెంబ్లీకి రావాలని ఎల్జీ బేడీకి ఆహ్వానం

యానాం: పుదుచ్చేరి అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మొదటిగా ఎల్జీ కిరణ్‌బేడీ ఉపన్యసించాల్సి ఉన్నప్పటికి ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్, డిమాండ్ ఫర్ గ్రాంట్స్ ప్రతిపాదనల ఫైలు తనవద్దకు పంపలేదనే కారణంతో ఆఖరి నిమిషంలో ఆమె సోమవారం సభకు రాలేని సంగతి తెలిసిందే. అదే విధంగా ప్రభుత్వం ఆమోదించిన బడ్జెట్ చట్టవిరుద్ధమైనదని ఆగస్టు నెల జీతాలకు, పింఛన్లకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బుధవారం పుదుచ్చేరిలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. సీఎం నారాయణసామి, స్పీకర్ శివకొలిందు ఈనెల 24న ఉదయం 9.30కు అసెంబ్లీలో ప్రసంగించాలంటూ ఎల్జీ బేడీకి విడివిడిగా లేఖలు రాయడం వెనువెంటనే ఎల్జీ బేడీ దానికి ఆమోదించడం జరిగిపోవడంతో వివాదరి కాస్తా సమసిపోయిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## విద్యుత్ సెక్టార్ ప్రైవేటీకరణ నిర్ణయంపై నిరసన

యానాం: పుదుచ్చేరిలో విద్యుత్ సెక్టార్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకంగా సీపీఎం పార్టీ బుధవారం నిరసన వ్యక్తం చేసింది. అదే విధంగా పుదుచ్చేరి విద్యుత్‌శాఖలో పనిచేసే ఇంజినీర్లు, ఉద్యోగులు సైతం కేంద్రప్రభుత్వ ప్రైవేటీకరణ విధానానికి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు.

## ముందస్తు వరద నియంత్రణ చర్యలు

యానాం: గౌతమీ గోదావరి వరదనీటి ప్రవాహం క్రమంగా పెరుగుతుండటంతో యానాంలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు ప్రవహించకుండా స్థానిక పీడబ్ల్యూడీ అధికారులు బుధవారం చర్యలు చేపట్టారు. టైడల్ లాకు వద్ద, ఇసుకకాలువ ప్రాంతంలోని వరదనీరు రాకుండా ఇసుక బస్తాలను ఎక్కడికక్కడ అడ్డుగా పెట్టేందుకు చర్యలు చేపట్టారు. గతంలో టైడల్‌లాకు వద్ద భారీ ఎత్తున వరదనీరు రావడంతో శివారున ఉన్న వ్యవసాయ పొలాలతో పాటు పలు గృహాలు ముంపునకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో ముందుగానే పలు అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు తదితర ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం బాలయోగి వారధి వద్ద వద్ద నీటిమట్టం పెరుగుతున్న నేపథ్యంలో తమ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని పీడబ్ల్యూడీ ఈఈ దారా సుబ్బరాజు విలేకరులకు తెలిపారు.

ANDHRA JYOTHI
23 JUL 2020

## యానాంలో పెరుగుతున్న గోదావరి

యానాం, జూలై 22: యానాంలో గోదావరి నీరు పెరుగుతోంది. ప్రస్తుతం నీటిమట్టం ఐదు అడుగులకు చేరుకుంది. ముంబై తదితర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వస్తున్న నీటిని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి దిగువకు వదిలారు. దీంతో యానాం-ఎదుర్లంక వారధి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఈసందర్భంగా ఎక్కడైనా వరద ప్రవాహం ఎక్కువైతే అడ్డుకట్టేందుకు ఇసుక బస్తాలను సిద్ధం చేస్తున్నారు. యానాం పరిపాలనాధికారి శివరాజ్ మీనా పలు ప్రాంతాలను పరిశీలించారు.

వెలుగు 23 JUL 2020 VELUGU

# వైద్యులకు గవర్నర్ కిరణ్‌బేడి క్షమాపణ చెప్పాలి

## ముఖ్యమంత్రి, మంత్రుల బృందం





యానాం, జూలై22(వెలుగు విలేకరి): కరోనా వైరస్ సంబంధించి రోజు వారీ జరిగే పలు అంశాలు తన దృష్టికి రాకుండా ఏమి చేస్తున్నారు అంటూ మంగళవారం పలు ఆస్పత్రులను సందర్శన సమయములో గవర్నర్ కిరణ్ బేడీ పుదుచ్చేరి వైద్యులతో పాటుగాఆస్పత్రి డిప్యూటీ డైరెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేయటంపై నిరసన తెలియచేస్తూ వైద్య సంఘ ఆధ్వర్యంలో రెండు గంటలపాటు విధులు బహిష్కరించి నిరసన తెలిపిన విషయం తెలిసిందే .ఈ విషయంపై వైద్య సంఘ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి,ఆరోగ్య శాఖ మంత్రికి తమ సమస్యలు పరిష్కరించాలంటూ వైద్యులు వినతి పత్రం సమర్పించారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి బృందం నాలుగు నెలల నుండి వైద్యులు ప్రాణాలకు తెగించి రాత్రింబగళ్ళు వైద్య సేవలు అందిస్తున్నారని అలాంటివారిని లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడ కరోనా సమాచారం కోసం ఆగ్రహం వ్యక్తం చేయడంపై వైద్యులకు క్షమాపణ చెప్పాలని వారు అన్నారు. ఈ విషయంపై స్పందించిన గవర్నర్ కిరణ్ బేడీ ముఖ్యమంత్రి బృందంలో కొందరికి మతిస్థిమితం లేక తనపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని వారు అందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కరోనా కష్టకాలములో ప్రజలను పాలించే పాలకులు ప్రజల రక్షణ గాలికి వదిలేసి ఇలాంటి వ్యాఖ్యలు చేసుకోవడం ఎవరు వైద్య పరీక్షలు చేయించుకోవాలో అర్థం కావడం లేదని పలువురు అంటున్నారు

# మత్స్యకారులకు సొసైటి సొమ్ములు వారం రోజుల్లో చెల్లించాలి

యానాం, జూలై22(వెలుగు విలేకరి): యానాం నియోజవర్గంలో గల మత్స్యకారులకు ప్రభుత్వం చెల్లించవలసిన సొసైటీ (ఎస్సీ ఆర్‌ఎఫ్ )సొమ్ములు వారం రోజుల్లో ప్రభుత్వం చెల్లించాలని, లేనిపక్షంలో ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం దగ్గర ధర్నా చేపడతామని బిజెపి యానాం అధ్యక్షులు పెమ్మాడి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కరోనా కష్టకాలంలో గత ఏప్రిల్ నెలలో మత్స్యకార సహకార సంఘాల ప్రెసిడెంట్ లు సభ్యులందరూ దగ్గర నుండి సేవింగ్ ,రిలీఫ్ ఫండ్(ఎస్సీ ఆర్‌ఎఫ్ )కు సంబంధించి ఒక్కొక్కరి వద్ద నుండి రూ 1500 మత్స్యశాఖ అధికారులు కట్టించుకున్నారని, ఈ సొమ్ము కడితే ఒక్కొక్కరికి సేవింగ్ స్కీమ్ ద్వారా రూ 4500 తిరిగి మూడు రోజుల్లో సభ్యుల బ్యాంకు ఖాతాల్లో పడతాయని ఆ శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారని అయితే మూడు నెలలు అయినా ఆ సొమ్మును ఖాతాల్లో పడలేదని, 1500 కట్టిన సొమ్ము సుమారు ఒక కోటి రూపాయలు ఉంటాయని తెలిపారు. ఈ కరోనా కష్టకాలంలో మత్స్యకారులకు చెల్లించవలసిన సొమ్ము ప్రభుత్వం వారం రోజుల్లో చెల్లించకపోతే నిరసనలు చేపడతామని ప్రభుత్వానికి అల్టిమేట్ చేశారు.

# ఎరుపు రంగులో గౌతమి గోదావరి పరవళ్ళు





యానాం, జూలై 22(వెలుగు విలేకరి): ఎగువున కురిసే భారీ వర్షాల వలన దిగువున ఉన్న పలు ప్రాంతాల్లో గౌతమి గోదావరి పరవళ్ళు తొక్కుతుంది .ఈ సందర్భంగా యానాం జి.ఎం.సి. బాలయోగి వారధి, నవయుగ ఇంజనీరింగ్ జట్టి, పుష్కర ఘాట్ తదితర ప్రాంతాల్లో వరద నీరు ముందుకొచ్చి పరవళ్ళు తొక్కుతుంది .ఈ వరద నీరు ని చూసిన పలువురు కొత్త గోదారమ్మ తల్లి రాకతో మత్స్యకారులకు పులసల తో కాసుల పంట పండే రోజు వచ్చిందంటున్నారు .మరికొందరు పసుపు కుంకుమలతో గోదావరికి పూజలు చేస్తున్నారు .ఈ వరద నీరు గోదావరిలోకి రావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు చర్యలు యానం గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపట్టారు.

### 24న అసెంబ్లీకి రావాలని

# లెఫ్టినెంట్ గవర్నర్‌కి ఆహ్వానం

యానాం, జూలై22(వెలుగు విలేకరి): పుదుచ్చేరి అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మొదటిగా లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ ఉపన్యసించాల్సి ఉన్నప్పటికీ ఫైనాన్సియల్ స్టేట్మెంట్, డిమాండ్ ఫర్ గ్రాంట్స్ ప్రతిపాదనల ఫైలు తనవద్దకు పంపలేదనే కారణంతో ఆఖరి నిమిషంలో ఆమె సోమవారం సభకు రాలేని సంగతి తెలిసిందే . అదేవిధంగా ప్రభుత్వం ఆమోదించిన బడ్జెట్ చట్టవిరుద్ధమైనదని ఆగష్టు నెల జీతాలుకు, పెన్షన్లుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు . ఈ నేపథ్యంలో బుధవారం పుదుచ్చేరిలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. సీఎం నారాయణసామి. స్పీకర్ శివకొలిందు ఈనెల 24 న ఉదయం 9.30 కు అసెంబ్లీలో ప్రసంగించాలంటూ గవర్నర్ బేడీకి విడివిడిగా లేఖలు వ్రాయడం వెను వెంటనే గవర్నర్ బేడీ దానికి ఆమోదించడం జరిగిపోవడంతో వివాదం కాస్తా సమసిపోయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు రాజ్ నివాస్ సెక్రటరియేట్ నుంచి అధికారికంగా ప్రకటన విడుదల చేశారు.